శతకత్రయము

SL no. 692

13653

శ్రీ

గురుభ్యోనమః.

నగురోరధికం, నగురోరధికం, నగురోరధికం.

సమస్తోపనిషత్సార వేదవేదాంగరహస్యార్థ ఋషిసాంప్రదాయా
ర్థక వ్యాసప్రోక్తంబై శిష్యప్రశిష్యానుసంధాన క్రమానుసార
ఋషి-నామ-స్వాహా-కారణ-గురు-నస-మంత్ర-యంత్ర-
తంత్ర-గాయత్రీహృదయ-స్తోత్ర గురుగీతాశతంబులనా
భావంబులను నుద్ఘాటించబడిన జన్మకర్మోద్ధరణా
కుతారింబను

# శ తి ఘ టీ య ము

అనేక జన్మాంతరపూర్వపుణ్యపరిపాక విశేషామనీషాజిగీషులగు

కం॥ గురుమండలులకు మునులకు
నిర్మలనిస్పృహులకును ♦ నిర్గుణులకు దా
మర్మము మలపుము ధర్మము
కర్మము జన్మమును దెలుపు ♦ గలియుగమందున్ ॥

శ్రీరాజా చెల్లాయమ్మారావు బహదరు జమీందారిణీవారి
పిఠాపురం హైస్కూలు సహాయోపాధ్యాయుండగు
వేమూరి శేషయ్యచే రచింపబడినది.

Sl.no. 642
9932
Acc

ప్రథమ ముద్రణ 250 ప్రతులు.

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు
బి. కే. స్వామిచే ముద్రింపబడియె.

1920.

కాపీరైటు రిజిష్టర్డు]   [వెల 4 అణాలు.

శ్రీ గురుభ్యోన్నమః.

# ఉపోద్ఘాతము

శ్రీమత్సకలకళ్యాణగుణగణాతీత సచ్చిదానందద్వైతాద్వైత పరమానందాద్వైత చతుష్షష్టివిద్యా కళాపరిపూర్ణ తారకామనస్కాచల నిరాలంబ నిర్బీజ సమాధి నిష్ఠాగరిష్ఠ లక్ష్య లక్షణ లక్షిత లక్ష్యభావాతీత సర్వోపనిష త్సారాంతర్బాహ్యాంతర్య తుర్య తుర్యాతీత విదిత ప్రభా ప్రకటిత ఘటితా వ్యాసధ్యాసాభాసా శతపుట్టీయ నిఘంటిత విచారణా పూర్ణబోధానంతరాస్వాంత విదేహ నిరాలంబ పరమపద మార్గ దర్శిత సాందీప, శ్రీకృష్ణ, శ్రీధర, వేమన, భాస్కర, నారాయణ, శివరామదీక్షిత, నారసింహ, చెన్నకేశవ, యోగి, సిద్ధపురుష గురుసాంప్రదాయ పరంపరాభిగమ్య నిర్హేతుకజాయమాన కరుణాకటాక్ష వీక్షణాయత్తచిత్త ముక్త చైతన్య నిరూఢ జగజ్జేగీయమానావమాన ప్రభాకలిత దోషపరిహార పరిణామ ప్రమాణ విషయాంతరవృత్తి వృత్తి రహిత కేవలాత్మజ్ఞయేక మేవాద్వితీయో స్త్యత్యంత బ్రహ్మాండ ప్రయత్న పూరక రేచక కుంభక బంధ నిర్భవనాభ్యుత శాంభవీస్థాపిత సగుణ నిర్గుణాతీత బ్రహ్మసత్యా జగన్మిథ్యాధ్యాయానుపాదానుపాదానకారణ కార్యరహిత యదృచ్ఛాలాభ సంతుష్ట సంతృప్త తృప్తయయుండు గురుద్రోహ శిష్యప్రశిష్య శిష్యసాంఖ్యార్పణ త్రివిధసూత్ర మంత్ర యంత్ర తంత్ర దీక్షావ్రత నియమ నిష్ఠాధ్యయన స్నాన జప తప హోమ యష్టాంగజ్ఞానయోగానుభవ నిరూఢజనిత నిజగురుస్వరూప స్వభావ స్వవశ్యానురాగ జ్ఞాన వైరాగ్య సకలసామ్రాజ్య భోగభాగ్యష్టాసంపదైశ్వర్యానుభవ బంధముక్తి హేతుభూతక భావిభూత వర్తమాన కాలాబాధ్యాబోధానుగమ్య నిష్కల నిష్క్రియ నిర్ద్వంద్వ నిర్భేద నిస్తంద్ర నిబిడాంధ నిర్బాధ నిర్బోధ నిర్జన నిరీహ నిస్పృహ నిర్యాణకాత్మకంబాది శతపథంబులందోప వాని సంపూర్ణ నిర్వచన సిద్ధాంత పూ

ర్వపక్ష మీమాంసాది పక్షాపక్ష నిష్పక్షదీక్షా ఋక్షారణ్య క్షమాళ్ళ కా కుక్షి సంక్షిప్త నిక్షిప్త వేదాధ్యయనపారీణ ప్రవీణాత్మకంబగు నాత్మతత్వం బుత్తలపడ తుదకీ యాత్మబోధామృతాస్వాదనా శతఘుట్టీయ నిజగురుసాంప్రదాయ గురుదహాస్వార్థ బోధ్యబోధీయమానానేక బూర్వజన్మపరంపరాభి పుణ్యపరిపాకజనిత విభవ సారహంస వీశేష శేషామృతపాన చిత్త మగ్న శిష్యసాత్కార్యార్పణంబుగ నీ శతకంబను మిషను నుద్ఘాటించినాడ.

ఇట్లు,

వే మూ రి శే ష య్య,

పిఠాపురం హైస్కూలు సహోపాధ్యాయుడు.

---

మన హిందూదేశముయొక్క పుణ్యమేమోగాని యీ దేశమున జన్మించిన ప్రతిమానవునికిని నిజతత్వాన్వేషణము స్వాభావికమై యున్నది. మన ఋషులు అట్టి తత్వమును గురించి విచారణచేసి చివరకు నిరాకాశ నిశ్శబ్ద కేవలాతీతపరబ్రహ్మవస్తువే నిజతత్వమని గ్రహించి యున్నారు. అట్టి తత్వమును యీ గ్రంథము విశదీకరించుచున్నది. ముముక్షువులగు సుజనులెల్లరును యీ శతఘుట్టీయ సారమును గ్రహించి ఆనందించగలరను నమ్మకముతో యీ చిన్నిపొత్తము ముద్రింపబడినది.

వేమూరి చిన్నయ్యారావు, బి.ఏ., బి.యల్.,

వకీలు, మచిలీపట్టణము.

12—3—20.

శ్రీ గురుభ్యోన్నమః

నగురోరధికం. నగురోరధికం. నగురోరధికం.

—* శి వ శా స న తః *—

శ్లో॥ గురుబ్రహ్మ గురుర్విష్ణో
గురుదేవో మహేశ్వరః
గురుసాక్షాత్పరబ్రహ్మం
తస్మై శ్రీగురవేనమః॥

# శ త ఘ ట్టీ య ము

౧. శతఘట్టంబులు మదిలో
సతతము తలపోతలగుట ♦ సంతసమునన
ల్లితి నీ సీసశతమ్మును
మతిమంతుల మతములరసి ♦ మాయ నడంచన్॥

సీ॥ సిద్ధపురుష యోగ•సిద్ధుని హృదయపీఠమున నిలిపి సంతసమును గొల్చి। సిద్ధయోగీంద్రుని శిష్యకోటికి మేటి శ్రీ శివరామదీక్షితుని దలచి। యొజ్జనారాయణయోగివర్యుని బోధ బూర్ణదీక్షను మరి బూజజేసి। తాను లేకున్నట్టి తత్వంబుజెప్పెద జన్మకర్మలరెంటి జెలను విప్పి। ఉన్నదానికి నూహ దానుబుక జేసి। యూహచేతను సత్యంబు నబ్బునటుల। వినుము సత్యంబు దెలిపితి వినుతహేళి। మాన్యగుణపాళి చిన్మయానందమాళి॥ 1.

సీ॥ ఈ ప్రకారంబున నిలమీద గురువుల వరుసగా నుతిజేసి వాంఛదీసి।
కారణగురువరుకరుణచే శిష్యులు కాలుబారినిబడి కూలకుండ।
గురుడెశిష్యుంతయ్యు గుర్తించుదానిని నొప్పినవారెల్ల నొప్పవినుడి।
వినక యూరకయున్న విడిపోదుమాయయు మాయబోయిననట్టి
మాయభ్రాంతి। గాన సద్గురుకరుణను గలుగు నమల। పథము
బయలయ్యె నొందైన పథముగాక। వినుముసత్యంబు దెలిపితి విను
తహేళి। మాన్యగుణపాళి చిన్మయానందమాళి॥ 2.

సీ॥ విధివశంబున గూర్చు వేమారి శేషార్యశతకంబు వినరయ్య చలన
ముడిగి। బాగొప్పజదివిన భ్రాంతియు విడిపోవు భ్రాంతిబో బ్రహ్మం
బు బయలువడదె। అనుదినంబును దాను నభ్యాసిగాకుండ నిశ్చలం
బందును నిముషమునను। జనులను ప్రతిమలసర్వంబు తనయందు
సంచరించెడువాని సరకుగొనక। నిర్వికారంబు నై యెందు నిష్క-
ళంక। మయి నిరాలంబమౌ మహిమ నెఱిగి। వినుము సత్యంబు
దెలిపితి వినుతహేళి। మాన్యగుణపాళి చిన్మయానందమాళి॥ 3.

సీ॥ భ్రాంతి రహితమైన బ్రహ్మంబు బయలయ్యె శివ్యపథంబున శిక్షి
తంబు। సిద్ధగురుని పాదసేవను మదినిల్పి స్థిరమైన మార్గంబు చేర
దలచి। రే బవల్ స్తుతియించి తెప్పపా టెడమీక బట్టబయలున
నేమి బట్టుబడక। ద్వాదశాక్షరిమంత్రధారణం బోకాచ్చి సతతంబు
జపతపసరణిదెలిపి। సర్వమును గాలమునకును జతనుభరచి। నిర్గు
ణంబైన మద్గురు నీతిపథము ॥వినుము॥ 4.

సీ॥ స్వప్నంబువలె నెప్డు స్వప్రకాశంబైన ప్రాపంచమని జూచు భ్రాం
తిలేక। దేహాభిమానంబు దెగకుండ దన కెప్డు మూలంబులేక నే
ము క్తిలేక। మేఘంబులో మెర్పుమెరయుచందంబున మేదిని దా
లేక మెలగుచుండె। జాగ్రత్స్వప్నముల్ జడమైననిద్రయు బోగొట్టు
నట్లుండు బొందిలేక। అమలమౌ సద్గూర్తి దా నందినపుడె
యచలమనరాక యచలమై నలరియుండు ॥వినుము॥ 5.

సీ॥ గోవులమాత్రంబు గోవులశౌచంబు క్షీరంబు దధియును ఘృతము
గలిపి। కాశి జగన్నాథ కాంచ్యాది పురిజనుల్ విడువకుండురు

దాని వింతయేమొ । పలుసారు లెప్పుడు వదలక త్రాగిన వచ్చునె
ముక్తి యెవ్వారలకును । ఇట్టి కర్మంబుల నీగినమానవు లిహపరం
బులలోన యీసుగనరే? । మాయజాలంబుచేనైన మాయమహి
మ । మాయతనులేక యచల మేమరకయుండు ॥వినుము॥ 6.

సీ॥ అంతట తానయ్యె నఖిలంబు నెరుగదా ఆత్మ బ్రహ్మం బని యనగ
రాదు । సచ్చిదానందమే సందర్భమునలేదు సర్వంబునందది సమత
నుండు తుర్యతుర్యాతీత తుచ్ఛంబులను లేక సకలదిక్కుల నొప్పి
సంభ్రమించు । కానక దేశాల కానల జరియింత్రు కలుగునే మో
క్షంబు ఘనతగాను । చట్టువలె యచలబ్రహ్మంబు ఝషీయుకుండు ।
మర్కటకిశోరన్యాయంబుమనినిదోప ॥వినుము॥ 7

సీ॥ మూడు లోకంబుల మూర్తులు మువ్వు రటంచు గాంతురు జను
లాశచేత । బ్రహ్మ విష్ణు శివులె ప్రబలిన ముప్పూరు సస్త్రచర్యలచేత
నణగినారు । సృష్టిస్థితిలయాది సృజిత ముక్తియొగాదు ముక్తినిగన
లేక మునిగినారు । ఇట్టివార్కై నీర లిహపరంబులులేక । యంతట
యచలులై యతికినారు । భ్రాంతి వెతలని దెలియక భ్రమలదగిలి
నరకవాసులరయ్యెను నలుగుచుంద్రు ॥వినుము॥ 8

సీ॥ అంతట వ్యాపించు నాకాశమువిధంబు నలరి యచలమున్న దదిగొ
చూడు । చూపుల కందక చూచువాడునులేక చూపట్టుచున్నది
చూడ్కులకును । నామరూపంబులు నానాటికిని లేక నాల్గుదిక్కుల
చూడ్కి నాటియుండు । ఏ గురు గాంచిన నా గురు జేరక యశరీర
గనుగొన నాశలేక । ఉండె పరిపూర్ణబ్రహ్మమై యొండు లేక నిండి
యుండెను బ్రహ్మాండభాండములను ॥వినుము॥ 9

సీ॥ మాటలు జనులచే మహి గల్పితములయ్యె యొక మాట కొక
మాట కొప్పకుండె । మాటలే వేదముల్ మాటలే శాస్త్రముల్
మాటలే మంత్రముల్ మాటలేను । మాటల కెక్కుడు మహి
మీద మనుజులు మృషలగూర్చుకొనుచు మృతినిగనుచు । వాదించు
చుందురు భేదంబుగా పరబ్రహ్మంబు గనలేక భ్రాంతులగుచు ।

పుట్టి గిట్టుచు । బుట్టుచు గిట్టుచుండ్రు ॥ పుట్టు గిట్టుటలేకుండ బో
ల్చిచూడు ॥ వినుము ॥ 10

సీ॥ కర్మంబులన విని గానని బ్రహ్మంబు కన్నుల కెటువలె గాననగును।
స్పర్శను బ్రహ్మంబు స్మరియింపకున్నను జిహ్వకు నమృతంబు జిలు
కు నెట్లు । గంధంబులేక దా గలిగిన బ్రహ్మంబు వాసనచేజిక్కి
వచ్చు నెట్లు । బట్టబయ లయ్యును బ్రహ్మపదార్థంబు గు ర్తెట్లు
గనెదరు గురునివలన । శబ్దరహితంబుగా గనెశబళితంబు యేమి
దోచకయుండెను నెఱుకలేక ॥వినుము॥ 11

సీ॥ కలలోని ధనమును కరతిగోచె జగమ్ముగల దని పల్కిన గలదె
జాడ। జగతి దనువు లేక జావజూచెడువాని వేలకు నొకడైన వెదుక
లేడు । అట్టివానిని జేర నఖిలంబు బ్రహ్మమై కానక యుండును
కాంతు లేక । యచలుడై యుండెను యవనిలో నాతండు వాని జేర
గలుగు వసుధగతియు । కరతలామలకంబుగు గాననగును । మారు
లేకను పరిపూర్ణమై వెలుంగు ॥వినుము॥ 12

సీ॥ సకలంబుబ్రహ్మమే సర్వకాలంబుండ చూవకుండగరాదే సాటిలేక ।
చావును బుట్టువు సద్బ్రహ్మమును నెట్లు చావు పుట్టువులేక జరుగు
బ్రహ్మ । అనుచు శ్రుతి స్మృతు లనువుగా జెప్పవె యందరి మత
ముల ననుసరించి। పూర్వగీతలయందు పురుషు డున్నట్టుల పరమా
త్ముడంచును బలుకుచుండ్రు । ఇట్లు బలుకగ నశరీరి కేది నోరు ।
నిర్మలం బైన యచలంబె నెఱుగకుండె ॥వినుము॥ 13

సీ॥ కండ్లు ముక్కును చెవుల్ గలిగిన దేహముల్ చెప్పిన యవి యెల్ల
క్షేమముగాని । చెప్పని యచలంబు చెప్పలేదని శ్రుతుల్ వీనుల
విందుగా వినగబడదె । దేశాని కొక భాష తెలిసియే యుండెను
యిం కొక దేశాని కిష్టమగునె । శాస్త్రముల్ బెక్కులు శాసించు
చుండెను శాసనం బెవ రెట్లు చేసిరయ్య । గాన భాషలు మత
ములు గనగరావు। కనును సద్గురుసూచన గలిగినపుడె ॥ 14

సీ॥ మాటలచే జనుల్ మహిమలు గల్పించి రొకదాని కొకటియు
నొప్పకుండె । పశుపక్షిమృగములు భాషించ జూడమె బ్రహ్మ

భావన నుప్పి బలసియుండ । శిశ్నోదరభ్యాని శిష్యుడై యుండియు
అచలంబు గనుగొను నాశనుంచు । అచలంబు సద్గురునాధీనమం
దుండె నతని జేరిన గలుగు నమలపథము । గాఢమైనట్టి నిద్దురకరణి
నగుచు । యేమొ దెలియంగరాకయే యెఱుక లేక ॥వినుము॥ 15

సీ॥ పరము బ్రహ్మంబని బలుకంగవచ్చును మాటలు గలిగిన మనుజు
లెల్ల । తేటగ జూచెను తెగువయు గలిగెనో దేటదెల్లముగాను
దెలియగలదు । కన్నవారిని వారు గరుణతో జూతురే వారెపో
ఘనులట వసుధలోన । మాటలచే బ్రహ్మ మటిగానరాకుండె సద్గురు
గరుణచే పుట్టు దెలియు । కరియు నంతములేని దై యచలముండె ।
తేజవంతము పూర్ణమై తేటపడును ॥వినుము॥ 16

సీ॥ కలగన్న జగములు గదలిపోయినమీద కాంక్ష సేయునురయ్య కఠిన
చిత్తు । లిట్టిదని తెలిపి యాస్తితంబులు వీడి యున్నారు ధరణిపై
నున్న వారె । వారిజాడల నెల్లవారలే యెఱుగుదు రితరుల కిచ్చునే
యుహాము పరము । పరమబయలు గాగ బట్టంగ వచ్చునే పరము
గాంచిన వారి పరముగాక । పరనిరంజనబ్రహ్మంబు బయలుపడక ।
తెలుగు యశరీరి గనుగొను తెలివిలేక ॥వినుము॥ 17

సీ॥ తనకు తానేగాన తన కెద్దియును లేని తలపున జ్ఞాతురు తన్ను గాను
చు । తా నున్న చోటున తలపులు పుట్టును తాను లేకున్నను
తలపు లేదు । అనుకొనినపుడె దా నగపడియున్నవారే మందు
వారిని నేమనందు । యున్న గుర్వుని గని యుర్విపై నున్నారు వా
రి జేరగ దెలియు వసుధ నిజము । పూర్ణమై యచలమై యుండు
పూర్తిగాను ॥ అడ్డులేకను బ్రహ్మాండమంతనుండు ॥వినుము॥ 18

సీ॥ తానుపుట్టకమున్ను తానుగిట్టినమీద నున్నది తెలిసియు నుండవలదె
అదియెయెప్పుడునుండు నదిగాక తానుండు తానుపోయిన నది తరలి
పోదు । అదియేదో తెలియుడీ యందరు గూడుక దానికి పేరేమొ ధ
న్యుడెరుగు । మానంబుచేతను మునులుండురందురు మానంపుమా
టల మరుగు యేదో । అనుచు బలుకంగ నెల్లను నతులమైన । య
చలమైయున్న బైటదానమరియుండ ॥ వినుము ॥ 19

సీ॥ ప్రపంచమనియెడి పాదుకెవ్వాడుజేసె దానికిబేరెట్లు దనరెనయ్య
మాయలేనిదిగాన మాయమాటలచేత మానవుల్ సెప్పిరి మమత
గాను । మానవుల్ దీనిని మాయంచుచెప్పంగ బ్రహ్మాదిదేవుల బ్రస్తు
తింత్రు । మంత్రతంత్రంబుల మహిమలుగలవని యవనిలోనచలులై
నణగరైరి । యచలమేయుండె పైనొక్క టరయలేదు । మోదఖేద
వాదమ్ముల బోధలేక ॥ వినుము ॥ 20

సీ॥ తనకుపేరును లేదు తానెవ్వరోయని తలచినమానంబు దగిలియుం
డు । తానుపెట్టినపేర్లు తానుగన్న వియెల్లతగిలి యేయుండును తథ్యము
గను । తల్లిదండ్రులపేర్లు తగినట్టుగాగట్టి తద్దినాల్ పెట్టును తలచిపే
ర్ల । నిన్నిమృషలనేర్చి యీప్సితంబులగోరక శరీరిగనుచు నెలమి
నుండు । అట్టివారిహాపరములు నరయలేరు । అచలులైయుండి పరి
పూర్ణ మరయలేరు ॥ వినుము ॥ 21

సీ॥ సూత్రధారుడొకడు సూటిగానాడింప పుణ్యపాపములెట్లు పుట్టెన
య్య । సూత్రధారుండెట్టి సూత్రానవాడించె సూటియెవ్వరుసెప్పి
సూపెనయ్య । పుణ్యపాపంబులు పొసగంగనెవరివో బాగుగా వివ
రించి బలుకరయ్య । యిట్టిభీతినిచాల యీప్సితంబులగోరి కారణ
గురుజాడ కానరయ్య . తగిలి దేశకుగనుగొను ధన్యులకును । పర
ము బయలయ్యు యరచేత పండెనయ్య ॥ వినుము ॥ 22

సీ॥ వాయువు నగ్నియు వసుధ తోయంబును గలియంగ దెల్లగా గరు
వుగట్టి । పుట్టుచావులురెండు పుట్టించుజీవుల భూమియందా కాశ
భూమికలను । వీనికి నిహపరాల్ వీడియేయున్నవి వానినెరుగలేరు
వసుధనెవరు । మాటను వేయింట సూటిగానుందురు మాటలేల
యచలమార్గగతిని । కదలమెదలక యదియిది గనగలేక । శిథిలము
నుగాక పరిపూర్ణసిద్ధిగాక ॥ వినుము ॥ 23

సీ॥ అంతటజూచిన నచలంబెగనుగొన వేదొక్కటున్నట్టు వెదుకబోడు ।
ఎఱుకదేహములేక యెప్పుడు నచలమై తనుదానుగానెడు దలచుగా
ను । బ్రహ్మాదివేల్పుల బ్రస్తుతిశాయడు తన్నుగాననిదృష్టి తగుల

దెపుడు । శుద్ధంబొ బుద్ధంబొ చోద్యంబొ యెరుగడు విడచినదారు
ల దెలియదెపుడు । జన్మకర్మలరెంటిని జతనువిడచి । గురుని మది
లోన గుర్తుగా గుదియుగ్రుచ్చి ॥ వినుము ॥ 24

సీ॥ కలఁగాంచినదశ్య కలను మేల్కొన్నట్లు మేల్కొని వసుధను మెల
గుచుండ । స్వప్నములు నిద్రలో స్వప్నంబులైయుండు కలగని మే
ల్కొన్నకరణి నతడు । మూలంబు లేకనే ముక్కి నిమునుగును గాలి
పడగజూడు గగనమందు । పుట్టింప బోషింప బొలుపు వేడెద నేల
తనకుతానే బుట్టి తానె జచ్చు । నట్టి భ్రాంతిని బడినను వదలదహము
రహిత మొందిన నచలమే రంజిలంగ ॥ వినుము ॥ 25

సీ॥ అచలంబు కన్నను నన్యంబు లేదని జగమున భ్రాంతిని జనుడు జనును ।
మేఘంబులోనున్న మెఱపు చందంబున మెఱపు మెఱపునైన మెఱుగు
చుండు । మూలంబు లేకను ముల్లోకములయందు ముంగితే లెడునది
మూలమాయె । నిద్రపోయిన రీతి నింగిచునుండును మేలుకొన్నట్లుగ
మెలగుచుండు । నిదురయును మేలుకొనుటయు నియతిలేక । యచ
లమున్నది యవ్యక్తమగుచునెపుడు ॥ వినుము ॥ 26

సీ॥ కలలోనభూతముల్ గల్పించె నెవ్వాడు మేలుకొన్నను వాని మేల్మిన
ణచె । యిట్టి తెలివిగలిగి యిరుడెను రెంటిలో అట్టిమూచిన పోయె
నడవిగలసి । యిటువంటిసాక్షిదా యిహపరంబులు లేక యెక్కడ
బోయెనో యెఱుక లేక । అడవిగలసితాను నగపడడాయెను పోయి
నమాయయు పోణిమణగె । కానరాదయ్యె గనులకు గలయజూడ
నంతటనునిండి నిబిడమై యింతనుండె ॥ వినుము ॥ 27

సీ॥ కారణగురువర్య కరుణ గల్గినగాని కడతేరలేరయ్య కలినివిడచి । గు
రుసేవజేసెడి గుణము గల్గినగాని సగుణ నిర్గుణమూన్య సరణిసున్న ।
తెలిసితా గురుపాద తీర్థంబు గ్రోలిన నమృతంబు గ్రోలను నాశపడడు।
దేహార్థప్రాణముల్ దేశికునకొసంగి తేజరిల్లుచునుండు ధీరవరుడు ।
అచలమై సత్యమయ్యును ఆదిలేక । అంతమును లేక బ్రహ్మమై
యలరుచుండు ॥ వినుము ॥ 28

సీ॥ కారణగురుమూర్తి కరుణలేకుండెనా కాలుబారినితాను గనుపలే
డు । శ్రీగురుప్రసాద సిద్ధిగల్గనివాడు యముబాధిగొల్వగా నవనిద్రె
ళ్ళ । దేశికప్రీతిగా దిరుగనేరనివాడు యమునిలోకమునకు నరుగు
చుండు । నాచార్యగనిసేవ నరయకుండెడువాడు గుణహీనుడై
యుండి కూలబడును । గాసిజెందకు బ్రహ్మంబు గనినవాడు । వేరె
దైవంబు గలడని వెత్తిగలడె ॥ వినుము ॥ 29

సీ॥ దేహంబుప్రతిభయు దేహిదాయను తెల్వి తెగినచో రెండును తెగున
టంచు । దేహిదేహంబులు దేవతలందున దేజరిల్లుచునుండు దేటప
డగ । భువనంబులన్నియు బుద్బుదంబులరీతి బుట్టిజచ్చునవెడి బుద్ధి
నెఱుగు । యతడెపోధన్యాత్ముడనబడునందురు పెద్దలు నిజముగా
పెంపుగనియు । యచలమగు బ్రహ్మమిట్టిది యనిన నగునె । యజు
నకైనను నశరీరి నరయనగునె ॥ వినుము ॥ 30

సీ॥ ఈజనుల్ మాయను నీశ్వరుండనుటొప్పు నచలుని నీశ్వరుండనగ
విననె । చలమైనజగములు చలనంబుగాగాన నమయంబదెట్లిలో న
రసిచూడ । నవ్యయంబునునైన నచలంబుగనినట్టి యనఘాత్ముజేరక
నందదయ్యె । అంగంబులేదని యచలంబుగలదని శ్రీగురుదరిజేరు
శీఘ్రముగను । కప్పురపుశిఖనిబోలగ కాంతిగలిగి । తెలిసి కలియ
ని తెలివిని తెలియకుండ ॥ వినుము ॥ 31

సీ॥ దేహంబు దేహంబు దేహంబుతో గూడి తనచేత జగములు దనరె
ననుచు । నచలం బనెడిమాటయనకయే యుండెను చలనంబనుచు
దాము జరుగలేమ । అందరికీ మాట యనుమానమును లేదు
చంచలంబులు జెప్ప జనులు జెడును । ఇటువంటి రోగముల్
యిముడునా యచలము సనాతనంబనె శ్రుతి న్యాయమునను ।
ఆదిమధ్యాంతరహితమై నమరియుండె । కాలదేశంబులన్ నిండి క
నగ దయ్యె ॥ వినుము ॥ 32

సీ॥ సకలకాలములందు సకలదేశములందు సంపూర్ణతను తాను సర్వ
కాల । మచలమైయుండెడు నంతట నిండియు నన్యంబులేకను నతి
శయముగ । ఆపరణయులేక యార్యులు శిష్యులై పరిపూర్ణభావు

లై ప్రబలులైరి । అశరీరులయ్యును నటువలె నూడిరి అంగంబు
లేకను నములమగుచు । ఒక్కటీగాన తా నుండె నిక్కమరయ। రాక
పరిపూర్ణమై యేమిలేక వెలిగె ॥వినుము॥ 33

సీ॥ బ్రహ్మక్షేత్రలమన్న బ్రహ్మాంబువిషయమా బ్రహ్మాంబువిషయమై
ప్రబలుటెట్లు । సర్వాంబు తానైన సర్వంబులో తాను సర్వశూన్యం
బైన సాక్షియేమి । మననంబుధ్యానంబు మానిపోయినమీద మా
యయు విడిపోను మహిమచెసును । అప్పుడా యచలంబు నంతట
నుండును గురునిజేరినగద్దు గొప్పసుఖము । ప్రవిమలంబైన ఖంవిధ
భాసమాన । మగుచు బ్రహ్మము నితరమై యతిశయిల్లు ॥వినుము॥

సీ॥ దేహంబులోపల దేవుడుండుటజూడ దేహంబు గృహమాయె దేవు
నకును । దేవునియిల్లగు దేహంబు గాల్పంగ దేవు డెట్లుగ బోయె
దెలియదేమి । దేహంబుగలవాడు దేవుడే యైనను మనము దేవతల
మై మనగవలదె । నిర్వికారుండును నిత్యుడనెసినట్టి కూతలచే
నగుల్ కూడదగిలి । భ్రాంతిచేతను జలధిలో బడి మునింగి । కడ
యు గనలేక విసికిరి కడకునరులు ॥వినుము॥ 35

సీ॥ కలమేలుకొన్నట్లు కారణగురుజేరి మేలుకొన్ననుగాని మేరుపోదు।
అద్వైతసిద్ధాంతమందు నంగదు యాత్మ శ్రీ విశిష్టంబున చేరరాదు।
ద్వైతంబునందున తాకదు వెదకిన యోగవిద్యలచేత యోగ్య
పడదు । సాధనంబులచేత సాధింపరాదది మంత్రతంత్రంబుల మరల
దయ్యె । సద్గురూక్తిని బ్రహ్మాంబుతుణములోన।బట్టబయలౌను దను
లేక బయలుపడును ॥వినుము॥ 36

సీ॥ హఠయోగమందున నందదు బ్రహ్మంబు లయమునందును గూడ
లాఘవంబు । కర్మంబుచేతను గానుపించగరాదు కారణగురుచేత
గన్నయట్లు । రాజయోగంబున రాణించదెంతయు జ్ఞానంబుచేతను
తృప్తికాదు । అశరీరుడైనట్టి యతని చేసినగాని దొరకదు చలనంపు
త్రోవదప్పి । త్రోవగలిగియు నిబిడమై తొట్రుపడగ । జగములన్ని
యు దనయందు జరుగుజదల ॥వినుము॥ 37

సీ॥ కుంభకంబున నాత్మగుర్తు దెలియగరాదు సాంఖ్యంబునందున సరియు
గాదు । లక్ష్యంబు నను జూచి లక్షింపరానిది తారకంబున నేమి దలచ
బడదు । అమనస్కమందున నందదదోషయు సిద్ధుల కెన్నండు సిద్ధి
కాదు । కరుణగల్గిన యట్టి కారణ గురుజేర కానంగబడు నది ఘన
ము గాను । అచలమై యేమి గానక యమమునగుచు । ప్రచురము
నుగాక ప్రత్యక్షమురయు రాక ॥వినుము॥ 38

సీ॥ అరచేతిలోనున్న యచలంబు గనలేక నందంబు దిరుగును సధము
డకట । జగమెంత గిరిమీద జన్నిదంబేటికి జగముల దిరిగేరు జనుల
భంగి । మాటలు నేర్చిల మర్మంబు గనర్చాని మాయలోదగులును
మందుడకట । సాధన చతుష్టసంపత్తిగలిగిన సాధుచబో డెంత
సౌఖ్యమైన । అంది పొందని సచ్చిదానందగతులు । బొంది యచ
లంబు ముందుగా పొందలేరు॥ వినుము॥ 39

సీ॥ ఏవంక జూచిన నేర్పడె బ్రహ్మంబు యచలంబునై యుండు నఖిలమందు।
ఆదిమధ్యాంతములనిలేక నగాక యరచేతనున్నది యచలముగుచు
సగుణధ్యానాత్మసంపన్ను డెఱుగును సర్వంబు లేదను సరణిగాను।
తనకు దావని యున్కితగులని గురు జేరి నాల్గుశ్రేణుల నడచు
నతడు । యచలమును గాక వేరేమి నతుక బడక । పరము పరిపూర్ణ
సద్గురుపరము గాక ॥వినుము॥ 40

సీ॥ పుట్టి చావని బ్రహ్మ పుట్టుచు గిట్టునా పుట్టిగిట్టెను తాను పురుషు
డెట్లు । పుట్టు చావులు రెండు పుట్టెను మాయకే పట్టి భ్రాంతియు
బాధ బెట్టుచుండు । యిట్టి మాయను తాను యిమిడించు భువిజేరి
చెలగి ద్వాదశవర్ష సేవజేసి । తీర్థప్రసాదముల్ దయ యుక్తి గొను
చును యున్నను నచలుడౌ నుర్విలోన । నేమియును గాక యిట్లని
యెఱుగలేక । రూపరహితంబునై యీశుడై పొసలుచు ॥వినుము॥

సీ॥ పురుషుండు స్త్రీ యని బుద్ధి నూహించితే ప్రకృతి జనుల్ గారె
ప్రబలబలులు । పురుషుండు తెలివాయె పొలతి దేహంబాయె
యిరువు రొకటైరిక యీ ధరిత్రి । పురుషుండు లేకుండ పొలతియు

తేవాయె పోలతియు లేకున్న పురుషు డేడి । గనలేకయున్నారు
ఘనులయ్యు భువిలోన కారణ గురుదారు గానలేక । నిజముగా
నేకరీతిని నిలచియున్న । యచలమైయున్నను బూర్ణంబు నరయలేక॥
॥వినుము॥ 42

సీ॥ పుట్టి గిట్టని తాను పుట్టి గిట్టినవని వ్యక్తినిని తాను బుట్టి జచ్చె ।
పుట్టి గిట్టిని తాను పూర్ణ బ్రహ్మాన యెట్లు మాయభ్రాంతిగ గాని
మమత గొనిరి । పిసికికాయలోన పురుగుచందంబున భోజనశాస్త్ర
ముల్ బొబ్బ లిడెదు । అనుచును దెలిపెడి ననుగాలు కారణ గురు
జేర నచలుడై గుర్తు గనును । గుర్తు దెలిసిన దెలివది గురువుసుమ్ము।
నచలుడౌగద నావలనయినదేమి ॥వినుము॥ 43

సీ॥ బ్రహ్మంబు నేనని బలుకుచు నుందురు బ్రహ్మలోకం బని బలుకు
చుంద్రు । తానన్నయంతకు తనకును నీలాగు తానులేనని యు
న్కి తలపులేక । యీలాగు బ్రహ్మంబు యిమునునే విషయమై
విషయు తానైయుండె విశేదము గను । యిటువంటి కోర్కెల యినిడి
యుండగ తాను యిహపరంబుల రెంటి ఈహాపిడను । ఆహాయం
దున సర్వంబు నణగియుండు ఊహ లేకను యుంకుట యుత్త
దయ్యె ॥వినుము॥ 44

సీ॥ భ్రాంతియు బ్రహ్మంబు బయలౌచునేయుండు భ్రాంతిదీరినవారు
బయలుగారె । ఎంతటివారైన నీ భ్రాంతి నెఱుగరు భ్రాంతి వీడిన
బ్రహ్మ బట్టబయలు । కారణగురుమూర్తి గను ని తగలిగిన గలిగివ
మరియేమి గానబడను । మాటలాడుచు వాను మాటలాడకయుండు
మానంపుమాటల మానిగాక । చలన మచలంబులన లేక చరమ
భవుడు । కదలమెదలక పరిపూర్ణగతిని నుండు ॥వినుము॥ 45

సీ॥ వినదు చూడదుగాని వినదెప్పుడుగాదు చదివించదేదియు చదువ
బోదు । సర్వంబు నెరుగదు సర్వంబు తా గాదు సాక్షియుగాకుండ
సర్వమునకు । సకల దేశంబుల సర్వకాలంబుల సర్వవస్తువులందు

సమతనుండు । యిట్టి బ్రహ్మంబును నేనని బలుకంగ నెట్లు
వచ్చునుసూటి యట్టి గనక । బట్టబయలైన బ్రహ్మంబు బయల
గనిన । నాల మనదగు గరతలామలకమగుచు ॥వినుము॥ 46

సీ॥ సృజియింప నెఱుగదు సృష్టియు నెఱుగదు సృష్టికికర్తన చెప్పవగునె।
కారణం బదిమైన కార్యంబు సృష్ట్యామె కార్యంబు బ్రహ్మమై
కలుగవలదె ॥ నరకంబు బ్రహ్మమై నరకంబునందున్న ప్రజ లెల్ల
బ్రహ్మలై బలుకవలదె । యిట్లుగా నమ్మిన యిల యెల్లదేముల్లై దురి
తములును లేవు దొసిగిజూడ । గాన సద్గుణ నిర్గుణము గనగవలెను
జీవదేవులసందును జేరగానె ॥వినుము॥ 47

సీ॥ కాకియు నొకతీరు గద్దయు నొకతీరు కొంగయు నొకతీరు కోడి
యొక్క । తెలుతీతువు నావ తేలెనా నొకతీరు బ్రహ్మజేసిన సృష్టి
బయటనుండె । సృష్టిలో మనుజుండు సుప్తియందునగూడ గలను
జెందినగతి గలిగియుండె । అప్పుడే యా బ్రహ్మ నా సృష్టిజేసెను।
మేలుకొన్నను వారు మెలగుచుండ్రు । గాన నీకల భ్రాంతిని కడకు
ద్రోచి । తాను లేకున్న తత్వమే తథ్య మరయ ॥వినుము 48

సీ॥ బ్రహ్మజ్ఞానంబున బ్రబలెను శాస్త్రముల్ జ్ఞప్తిగాకున్నది జ్ఞాన
మనఘ । జ్ఞప్తిచే జీవులు జ్ఞానులైయున్నారు బ్రహ్మజ్ఞానంబని బలికె
పేరు । కలలోను జ్ఞానులై గలరు జీవులజాడ కల మేలుకొన్నవుడు
కలదె జూడ । ఇట్టి జ్ఞానిని మన మీశ్వరుం డనెదము ముక్తికి నే
లాగు మూలమయ్యె । మూలమేముక్తి యెట్టుల మూల మగును ।
మాయ యెప్పుడు యుండెను మాయముగను ॥వినుము॥ 49

సీ॥ కలలోనకలదని కల్లని తెలిసిన । కలగాకయున్న వే కల్లలవియు ।
ఇట్టిజగము తాను యెఱిగియేయుండిన । బ్రహ్మయేకర్తని బలుక
బోదు । బ్రహ్మకర్తయైన బ్రహ్మయట్లుండదా । భ్రాంతిత్రోవనుబడి
భ్రమసినారు । కనవలెగురుమూర్తి కడ తేరవలసిన దోవయెట్లోదన
కు దోచుటకును । గతికిసశరీరికనుగొన గాంతుదీరు । నవ్యయుంబయ్యు
భవ్యమౌ దివ్యముగను ॥వినుము॥ 50

సీ॥ ఎన్నెన్నొ విధముల నెన్నొ మార్గంబుల నేదేశమేగిన యేమిలేదు।
సగుణనిర్గుణములు సరియైనమార్గంబు లక్కడక్కడ నొక్క
డరసిచూడ। అంతటనున్నది యావరణబ్రహ్మ మంతటనున్న వా
రాత్మ్యలట్లు। అట్లుదేశికులెల్ల నశరీరులైయుండు రందరితో బాటు
నలరియుంద్రు। తెలియరాక నిరామయ తెలివియేమి పూర్ణమ
గువాడు తానుండు పొందుగాను ॥వినుము॥ 51

సీ॥ బ్రహ్మంబునకుభ్రాంతి భ్రమయుకల్పనజేసి। చెప్పుచునుందురు చె
నటులకట। త్రాడుపాముగజూచి తన్నుకొన్నటువంటి। తానుజీవ
భ్రాంతి తగిలియుండు। దృష్టాంతదార్ష్టాంత దృశ్యాలన్నియుదరి
మి। భ్రమసెను త్రాడును పాముగాను। గురువునుగనలేక గుణ
హీనులైజనుల్। కుంభిపాతంబున గూలియుంద్రుగాన సద్గురుగరు
ణచేగనియు నిజము। జచ్చిబ్రతికెడు మార్గంబు జాడగనుచు
॥వినుము॥ 52

సీ॥ కోటివిద్యలు నేర్వ కూడుగుడుచుటగదా। కూడె బ్రహ్మంబని
కూతగలదు। కూతలన్ని గలవు కూహాకబ్రహ్మంబు। బ్రహ్మంబ
నగ తానె భ్రమసెనయ్య। భ్రమచేత రాళ్ళను బ్రార్థించుచుందు
రు। ప్రార్థనకు ఫలము బలుకరయ్య। పలికిన బలుకునకు ఫలమెట్లు
గాంతురు। కాంచిన బ్రతికిరే కాలమునను। పట్టిభ్రమలను నీవట్లు
గట్టిపెట్టి। పట్టుచెలియుచు యచలంబు బట్టువడను ॥వినుము॥ 53

సీ॥ పార్థివపూజకు పాషాణమునుదెచ్చి। బాగుగాజేతురు భవునిపూజ।
ఉదకంబుజూపింత్రు యురువడివైష్ణవుల్ ద్విజు లగ్నిహోత్రుని దేవు
డంద్రు మార్థులుగొలుతురు మారుతం బాకాశ। మండలంబందున
మరియుమిగులని। టువంటిదేవుళ్లు యిచ్చునేమోక్షంబు। యశరీరిగను
గొన యచలముగును। అచల మిట్లని వర్ణింప నలవిగాక। యే నిరా
భాసమై యొప్పె నీశరీరి ॥వినుము॥ 54

సీ॥ పంచభూతములను పంచదేవులటంచు। ఐదైదు విధముల నామొ
జగము। నిరువదినారింట నీశ్వరుం డున్నాడు। పంచీకరించగా బ
యలుపడెను। అన్నిదేశములం దఖిలకాలములం దంతటనిండియు న

ధికముగను। అట్టి యచల బ్రహ్మ మాద్యంతములు లేని దశరీరి యొరుగు
ను సతతియునికి। ఉనికి దెలియబడంగ తా నూహ లేక। నిర్మలంబై
న ఖంవిధి నాటుగ లేక ॥వినుము సత్యంబు॥ 55

సీ॥ సకలంబు దనవలన సంభవించుట లేదు సంభవించిన దెల్ల సమసి
పోవు। సుఖము గోరును నిద్ర సుఖమని బవళించు లేచు లీలను
భ్రాంతి లీల దనరి। శాస్త్రముల్ శ్రుతులును శాసనంబులు జూచి
మరణించియును తాను మాచిపోదు। నిద్రయు మరణంబు నిజమున
లేవని నిత్యాను గురిం దా నిత్య మెఱుగు। నిరత మెఱిగిన నచల
మై నిండి పండి। బట్టబయలయ్యె పరిపూర్ణ బ్రహ్మ మగును ॥విను॥

సీ॥ ఆకాశ మనగను అవకాశ మేగదా విషయంబునై నది విమనమగును।
కన్నుల జూచితే గాక మిరూపంబు త్వక్కుచేతను జాడ స్పర్శగామి।
ఘ్రాణంబుచేతను గంధంబు దెలియమి జిహ్వచే రసమింతజిలకగాని।
శ్రోత్రంబుచేతను శ్రుతివినగామిని మనసుచేతను విను మర్గురూ క్షి।
నట్టిమూపున చూచిన నచలు డగును। తనువు రహితంబు తరచన
తత్వముగను ॥వినుము॥ 57

సీ। శబళితంబాయెను శబ్దించ నభమందు యోగముల్ బుట్టెను యోజ
నేత। వాయు వగ్ని జలము వసుధతో గూడెను వదలక నొక
టొకటి వాని జన్మ। కూలును భూతముల్ గూడిక శాయును విప
రంబు వెనుకటి విధిని జదల। దీనిపై దహరపుదెరవు రూపించును
వాత్మని శ్రుతులచే నతికినారు। గాఢమైనది యచలంబు ఘనత
వెలుగ। మరలుటయు లేక సంపూర్ణ మనగ దనరె ॥వినుము॥ 58

సీ॥ శ్రుతు స్మృతు లచలమున మృత దేహమనగాను ఆహచేతను నూహ
నపుడు బుట్టె। అప్పు వాయు వగ్ని నా భూతజాలంబు లవి తిరుగు
చుండును లలితముగను। అట్టి దేహంబుతో నందరిలోనుండు దహ
రంపు దెలివిని ధన్యు లలరు। అచలు లే యనదగునట్టి వారలు గూడ
వారి జేరిన నమలవార్ధి మునుగు। కడతేరు బూర్ణత గానరాక।
సత్తు సదత్తుగా సనాతనంబు ॥వినుము॥ 59

సీ॥ ఆరు మూడుగ జేసి నంవరు పెద్దలు మూడారు పేర్లుగా
మూఁచినారు । తెలకుండగ జేసి తెలిపిచే గట్టిను తెగని పాతను గట్టి
దించినారు । భాష్యాలచేతను బాగుగా బంధించి ముంచినా రందు
లో మూంఛి మనుచు । సద్గురు జేరిన సకలభాష్యంబులు వీనుల విజ
యుత్తై వేరుపడరె । మారు లేనట్టి సంపూర్ణమార్గ మొదవె। హస్త
గతమాను బ్రహ్మంబు హాయిగాను ॥వినుము॥ 60

సీ॥ ఉపధిచందంబున నున్నది బ్రహ్మంబు నాద్యంతములు లేక హాయి
లేక । దృష్టాంతములు లేక దృక్కును గనరాక శ్రీ గురుని యుక్తి
లో జిక్క నదియు । శ్రీశ్రవణంబుల శ్రీ గురుండును జిక్కు
జిక్కిన శివకథము జెందగల్గు । దొరకిన యచలంబు దోధూయ
మాన మై వే రేమియును లేక వెతల నుడుపు । స్వప్రకాశంబు
చేతను సర్వకాల । ములను బయలయ్యె బ్రహ్మంబు బట్టబయలు
॥వినుము॥ 61

సీ॥ ఆనందమున సుఖ మనుభవించుటగదా? ఆనంద మొందెద రజ్ఞు
లెపుడు । సుఖమున దేహంబు సాక్షియుండుటగదా? దేహాభిమా
నంబు తెలియదెపుడు । దేహమున్నమను దేహమల్లుటగదా? అన్న
మున్నంబని యనిలు చెపుడు । ఆ కారమున భ్రాంతి యధికమౌట
గదా? భ్రాంతిచే ప్రబలులై బ్రతుకు చెపుడు । భ్రాంతిపోవను బ్ర
హ్మంబు బట్టబయలు। పెద్దల నెదరు సాంఖ్యంపు పద్ధతినుమ॥ విను॥

సీ॥ హంసాక్షరంబులు సతురద్వయమయ్యె సూత్రయోగంబున మహి
మ గలిగె । బిందునాదముకళ బీజంబు ప్రణవమై లయమున నారం
బు లఘువునాయె । లఘువు లఘువునగూడ లక్షించ గురువాయె
గురువును గుర్తించగూడె ధ్యాస । ధ్యాసలో ముద్రల ధ్యానింప
బ్రహ్మం రాజైన దేహంబు రాజితంబు । రాజసంబున దేహంబు
బ్రహ్మంబు? యేక మచలంబు యెప్పుడు యోచి చూడ॥ విను॥ 63

సీ॥ బ్రహ్మంగ ...చెడియని బుద్ధినూహించితే నిమ్మాన్నతంబున నెగడునెపు
డును । ...కంబువ లెనని నుపముగా బలికితే యింకుచుండునుగదా
...మాట ... । అగ్నివంటిది యన నందరు ద్విజులును కట్టెల పిడకల

గనుపుమగ్రు । వాయుప్రవలెనన వచ్చిపోవుచునుండు ఆకాశమున
బోల్ప నతుకునేము । దహారమున నిండి యుబుకుచు దనచినూ
డ । యచలబ్రహ్మంబు యచ్చట నచలమానుః వినుముః 64

సీః గట్టుయున్నట్టుగా గదలకున్నదియుంటు యొక్కదికున్న నది యొద
గకుండె । పరిపూర్ణమైయుంత పరిణమించుచున్న పరధిని గలిగి
యేపగిదినొదిగ । సద్గురుసూచిన సమకూను తణముననూ మాను లేక
శరీరి మాటలేక । ఇహపరంబును లేక యిది బట్టబయులన్న యీశ్వర
రూపంబు యెరుగరాదు । ఉండె సర్వతినిండెమ సూహా గన్న ।
యెప్పటికి నొప్పి వెలుగును లేకరికీః వినుముః 65

సీః గురునికంటునుగొప్ప గుర్తుకంటెనుగొప్ప నేకక మోహ [illegible] బంధు లనరి
యెఱుక । శివశాసనంబది శివశాసనంబది [illegible] తెల్ల । ఆలాగు గురుజేరి యానయుంబు తానుగ నాలస్యమును లేక
నధికభక్తి । గననేరికుంజీన గనలేని దేహంబు నూరపు [illegible] మను
మొరయుచుండు । స్వప్నంబు [illegible] దార్థముల్ సరికుగొనక । మేలుకొ
న్నను బ్రహ్మంబు మేనుబోనః వినుముః 66

సీః ఆనభవ [illegible] నతికున్నజనులకు నతికిదు యిదియెంత [illegible] నైన ।
అంత తానై యుండి అంత తానైనను నిలువ దదెంతయు [illegible]
దు । దేవతాలోకముల్ దేరిచూచిన నవల్ తెల్వి [illegible] మూలగా నల
లేరు । దేహంబునందు దాస్త చెగియున్న వారికి నతికను విఘ్నానునం
తలోన । అతుకు తాలేక బ్రహ్మ మేమరికయుండు । జగ [illegible] న్న
ను జనినను జాడలేకః వినుముః 67

సీః ఏడుకోటలుగలిగి యేడుదోవలుగలిగి [illegible] దోనవెలిసి ।
గట్టికోటలటంచు గగనరాజుండెను గాలిగొట్టుకపాయె గణియలో
న । మరియు నెప్పటివలె మూరుమసలుచునుండు తన్నుగా దెలియుక ద
అచుగాను । ఈలాగు దెలిసియు యీశరీరుండుండె యిలమీద జను
లార యిష్టముగను । సృష్టిసహితంబు జేసియు స్రష్టయైన । తాను
తానను బ్రహ్మంబు దరువలేకః వినుముః 68

సీ॥ ఉర్వీదేహముకన్న నుదకదేహం బెచ్చు నీటిదేహముకన్న నిప్పుహె
చ్చు । వహ్నిదేహముకన్న వాయుదేహం బెచ్చు వాయువెక్కడజూ
డ నడంగుండె । వాయువు మొదలుగా వానిదేహంబులు హెచ్చుత
గ్గులుగాను హెచ్చరించె । నాల్గుకూడినవెక్క నలవిగాకుండెను
అచలమెరుగకుండిని నరయుగాను । అచలము నెరుగనిదేహంపు నాశ
ములు । నాశగోసి నరిపూర్ణ మనురిత్తుంము॥ వినుము॥ 69

సీ॥ పంచభూతములతో బరగిన దేహముల్ గలిగున్నవారలు గాంచు
చున్నారు । ఎక్కడి శివోగాని యెవరు జేసిరోగాని నొకదానికొకటియు
నుప్పొంగెడి । దానమిచ్చువారెన్ని ధర్మంబు నేయుచును దారిగానక
తిరుగుచు ధరనేయుచును । జగము జరిగించు జంతుజాలంబులు బు
ద్ధిపుట్టు మనుచును బుద్ధినాలి । గురుని గనుగొన లేకను గుర్తులేక । ప
రము తెలియంగ జేరరు ప్రజలు భువిని॥ వినుము॥ 70

సీ॥ నిద్రనుజాగ్రత్స్వప్నజములను తెలిసిన జాగ్రత్స్వప్నముల్ జరుగవెపుడు।
సుషుప్తి లేకపోవుటే యానిద్రపోవుట దీనికసత్యమా తివిరిజూడ । అచ
లంబు లేకను నాకమించు మనుచును దానికన్యము లేక తలచిచూడ।
వేయునాటలకిది వెలయుచుండును తానైననాత్మయే తానుగా
ను । సృష్టిప్రళయములు దనకొనసారిదియు ... । జన్మకర్మంబు లెప్పు
డు జరుగనిదగ॥ వినుము॥ 71

సీ॥ ఎనుటను సాధించు యెరుకతె యెరుకయె తెలిపినవారలు తెలియగ
లరె । శాస్త్రవాసనచేత చప్పలకొప్పిన చెప్పరాదీవిద్య చెడునువా
రు । మూలత్రిమూర్తులు ముఖ్యంబటంచన్న చెప్పరాదీవిద్య చెడు
దురిలను । తల్లిదండ్రిగురువు దైవంబుగురువన్న చెప్పనొప్పునువిద్య
చెరుపులేదు । ఎరిగి తెలుపంగపలయును నెరుకవిడగ । భ్రాంతిపీడిన
బ్రహ్మంబు బట్టబయలు॥ వినుము॥ 72

సీ॥ బ్రహ్మాండమందున బ్రబలమైజీవులు జడమజడంబునై జగతిగలిగె ।
త్రిలింగములచేత త్రివిధసృష్టియుగలిగె చావుపుట్టువులనే చలనము
ను । పుట్టిబ్రహ్మాండముల్ యెన్నెన్ని లెక్కింప మహదాండము
లు నాట మరగిపోను । కలలోనువలెటుగా గనుపడుచుండును అది

యును నొకతీరు నాయెనిటుల । గాన ననస్థదేహంబు గనగనెరుక
అచలమే లేక దానంత నచలమాయె॥ వినుము ॥ 73

సీ॥ మనసు ... టంచు మమతచేయుండి గగనంబునందున ... లియు డ
మనసు ... యప్పు మమతచేదహంబు దేహి ... గాడను దెగియుపో
దు । మనసు ల్పొగనేల మమతయుండా నేల దేహిదేహంబులు దెగు
టయేల । మ సుదేహము లేక మహాని ... కారణ ... తను ... న గొన్న
చేరకను । అపుడు పరిపూర్ణముగనుండ అంతనొక్క । తీరుగాగ
ను నచలంపు పెన్నగాగ ॥ వినుము ॥ 74

సీ॥ పృథ్వాదిభూతముల్ పృథివింగలపియు జీవ్వానునంగాన జీర్ణగాగు
ను । మిథ్యాభూతముల్ మిణుగురుల్లగా మెలగుచు ... తాను
మెలికగాను । మాయాజాలంబులు మహిమలాడునగని మడసిపో
య్యేటియే మహిమయేది । యిట్టి భ్రాంతిగలపి యీశ్వరుండనెదరు
అనుకొంగ్రుయెక్వారు ఆశగొనక । అచలునినగొన్న వరేమియె
రుకబడక । ఉండి లేనట్టు పూర్ణమైయుండునపుడు ॥ వినుము ॥ 75

సీ॥ పంచవిధపుసృష్టి పంచభూతంబులు బుద్బుదంబులరీతి నుద్భవంబు।
ఉన్నట్టుగనినారు యుపముల మతముల గలలోనసీలాగు గనగలేదె।
ఉన్నవేకాడను నుజ్జితులగువారు ధన్యజేరగలేరు దానిసారు ।
ధన్యులునచలులై ధరణినియున్నారు వారిజేరిననబ్బు వసుధ తెలివి ।
తెలివివిడతానె వెల్గొందు తేటగాను । అమలమయ్యును స్వచ్ఛమై
నంతటనురు ॥ వినుము ॥ 76

సీ॥ బ్రహ్మంబుచేతనే భ్రాంతిమైయున్నారు పింశతినారింట విశదముగ
ను । విశదమౌనట్టుగా విధినిషేధములేక పరమపురుషుడగును పర
ములేక । అదియిదియెరుగక నంతటతానయ్యు తన్నుతానెరుగక త
లపులేక । నాదంబు తెలివిం ... నయమొప్పజతపర్చి పిచ్చలు ధ్యా
నింప నిజము దెలుసు । అచలుడైనట్టి సద్గురునరయ లేక । చలనత
మసాబ్ధిలోబడి చచ్చుచుంద్రు॥ వినుము॥ 77

సీ॥ తత్వంబుయుండురు తరుచుగాభువిజను లాతత్వమసియును నాత్మయ
నుచు । అట్లుగూడితెగాని నాత్మగాకున్నది అర్థమునకుదగులు నా

శచేత । తనుగుముణుగుటగాక తెరుచుగా ప్రజలను తలముణుకుల శే
ర్చి తెలిపాడు । అట్టివారలువార లచలంబుగాచిన గన్నవారిని
వారుగాంచగాన । శబ్దరహితంబగు దహరచందమునను । యేమొ
పూర్ణమనునది యేమిలేక ॥ వినుము ॥ 78

సీ॥ కందులేదను కోదు గలనైననచలంబు కలదులేదన్నను గాథలయ్యె ।
అట్టిగాథలలోన నావిర్భవించిన సృష్టినిగొందరు సృజితులైరి । సృజి
త శాస్త్రము స్పృశియింపకున్నవి విప్పిచెప్పినభ్రాంతి విడువలే
రు । గానను గురురాయు గరుణనుగన్నటుల చాలశిష్యులుగలుగు.
శాస్త్రములను । అట్టిశాస్త్రము నేమైన నందగలదె । పొందులకు
ముక్తపురుషుని బోల్పనగును॥ వినుము॥ 79

సీ॥ అజడాదివేల్పుల నాశ్రయించుచునున్న బరమొవ్వనికిముక్తి భక్తినొ
సగె । అట్టివారలకును నచలంబుతోరకక అస్త్రశస్త్రములను నణగి
నాడు । అచలుడొనట్లుగా నగుచుచుండురు పట్టువిడువనులేక ఘ
ట్టిగాను । సనకాదులునుయట్టి సందేహమందుండె విధచేతగన్నట్లు
వేదములును । అట్టిదయ్యెను పరిపూర్ణమయ్యెబయలు । నిండుకొ
నియుండె నిరతమై నిండివెలిగె॥ వినుము॥ 80

సీ॥ గగనంబుదనకడ గాననియట్లుగా బ్రహ్మంబు నిబిడమై ప్రబలుచుం
డు । ఆద్యంతములులేక నలుకుచునుండేది చలనంబుచర్పించ జరుగ
గలదె । చేతగాకనుతాను శాస్త్రముల్ జనువును నున్నదనుచును
బల్కు నుపముగాను । తనుజేసెశాస్త్రముల్ తెనవలెనేర్చి సచలు
నిజేరిన నమృతుడగును । స్వప్నజాగ్రతలనునవే సాగలేక । స్వప్ర
కాశంబుచేతనే సరణినగును॥ వినుము॥ 81

సీ॥ తన్నుతాదెలిసిన దాను తెలివియుగాదు తాను తెలిసిన తెలివి తాను
గాదె । తెలిసిన తెలివితో దెలియంగదెలియంగ ననవస్థమైయుండు
నప్పుడపుడు । యిట్టితెల్వియుబ్రహ్మ యిట్టితెల్వియుతాను సనుకు
న్న ముక్తట్లు నతుకునయ్యె । యచలుడౌగురుజేరి యనిశంబుశ్రీశూ
ష యతుకజేసిననాడు యచలుడగును । మాటలేకను దహరంపు
దారియునియు । నొక్కటీరుననుండుదా నొక్కటగును॥ వినుము॥ 82

సీ॥ పృథ్వి దేహంబులు బృథ్విగాను లయమగు నప్పు దేహంబులు
నప్పునందు । అగ్ని దేహంబు ల నగ్నివినగుదురు నాకాశదే
హంబు నాకసమున । అణు గోశ దేహము లచలంబులెల్లను యచ
లంబు చేసెల్ల నామొజగము । జగమునకర్తంబు జప్పించకనిన పు
ట్టి గిట్టుటనామొ పూర్ణముగను । వచ్చిపోవుమది తాంభలు వనలకు
న్న । ముక్తిత్రప్పులు వచ్చు సాంఖ్య యగను ॥ వినుము ॥ 83

సీ॥ కలలోనతానుండి గల్లు తెలిపియు మేలుకొన్నను నకు మేలుగాదె
అటువలె దేలియుండి యుచంబు జేసియు బ్రాపంచమునందు బ్రబల
కుండ । పుట్టుచావులేక భువిలేకపోదు డె గగనంబుకీర్తని గలిగి
తాను । ఉత్తమునను బ్రాహ్మ యుర్వి బేరోయు మా యుకర్మంబుల
మాటలేక । వెలిగి బ్రహ్మజనంబు యుర్వి వినులముగును । యట్టిట్టిది
యనరాక యెుఱుక లేక॥ వినుము॥ 84

సీ॥ తనకు దేహముగల దనుచు ప్రపంచంబు తనకు దేహముపోతె తరగి
పోను । వచ్చిపోనుంమను దలప్రపంచంబు చావుపుట్టుపులేని చద
లుగలుగు । కారణగురు తెరి కారణంబను తెల్వి తాను లేకున్నట్టి తా
వుదెలియు । తెలిసిన తెలివది తేజగానుండును యున్న వానికినామా
నూవాబోవు । అవ్యయంబున దివ్యమై భవ్యమగును । కీని గలిగిన
వాచీని గీటుకొరణ॥ వినుము॥ 85

సీ॥ వేదాంత శాస్త్రముల్ వేలసాంఖ్యలు కలవు వెదకిచూచే వారు వేలుగల
రు । యేమిగనయున్నారో యేమి వాదించేరు వాదంబులనువిని వద
రుచుంద్రు । వారలహంకృతి వదలకు గెలుచుమ వాదుచునుందురు
వాదుకగను । కారణగురుమూర్తి కరుణగల్గినవారి కడనువిల్వగలే
రు కాలమహిమ । యిట్టివారలు భూమిని గిట్టనేమి । అచలుగను
గాని నిందింతు రల్పురగుచు॥ వినుము॥ 86

సీ॥ కాలంబులోబడి కడ తేరగతిలేక మునిగిపోవుచునుంద్రు మూర్ఖుల
కట । మరాలంబునుండిన మునులు నాజగములు జగములు మునిగిన
జనులు గలరె । దేవతలైనను దేవరులైనను దెలివితో ముక్తిని జేలి
రయ్య । ముక్తంబు నిత్యంబు ముక్తునుగానరు అఖిలముక్తులు లేని

యచలఁడొకఁడె । అట్టిదిట్టిదియనరాని దంతటమరె । కరతలామ
లకమై తెలివి గనగరాక॥ వినుమ॥ 87

సీ॥ ముక్తనిగమోక్షంబు ముక్తినివర్తింపఁ జైతన్యమోక్షముగలిగి నగ
డుజగము । జగము విడిచినప్పు జగము నులేకుండు అన్నమయకోశం
బు నంటకుండు । యిట్టిగురుఁ జలుగఁ దెలియలేక నిజముగా వెతకి
యుగన లేరు వెతకకుండ । కానఁ జలుజాడ గనుఁగొని తెలుపును క
నకుండవారిని కానకుండ । గానఁ రాభాసముఁ జేరి గాంచినపు
డె । పరనిరంజన బ్రహ్మంబు పట్టుబయలు॥ వినుము॥ 88

సీ॥ చిత్తమందునజగము చిత్రించెమానసు బుట్టఁగ స్వప్నంబు బూనిబలి
కె । వాయువువలనను వాలితరంగంబు ఘట్టించె ఘటైనదట।
చిత్తునవేరైన చిత్తంబుబుట్టఁగ చిత్తుదలనంబు చేయఁగలిగె । యి
టువంటిమాటలే యీశుండుయుముడును నచలు జేసి వెచ్చ నతఁక
దయ్య । సర్వదేవతలందున సర్వకాల । సర్వవస్తువులందున నతఁడ
ముండె॥ వినుము॥ 89

సీ॥ జీవుండుదేవుఁడై జీవించుచున్నాఁడు అన్నపానంబుల వాంఛచేత । అన్న
పానంబుల నతికిజీవుండాదొ తెలుసుకొనపోయి నుఁ తెలియఁపుడె । అటు
వంటిజీవుండు నచలుండు నైనాను నందరుదని అంగ నతఁకదనుచు ।
అట్టిజీవుండును అట్లాయదేవుండు దేవుఁడు నచలుఁడే దేజరిలగ । నం
దుకశరీరగసుగొను నపుడెతాను । నానిసని బట్టబయలందు మా
య లేక॥ వినుము॥ 90

సీ॥ పవిత్తునాటిన నాచెట్టు మొలచుచు నచలునివి తెలిసె మొలచు ।
అన్నరసంబున నైనబీజంబును నమృతవానదియంతె నచలుమదిక ।
అన్యబీజంబున నాహార్షమైయుండి మహాబ్రహ్మనిబల్కుదు నా
శ్రీనంబు । యింతయు దెలియుంగ నిశ్చందు లేనట్టు నచలునిగనుగొ
న సందబోదు । పొందుగాకను బ్రహ్మంబు పొసగబోదు । పంద
లేకను నిందుంచ సాక్షియగుచు॥ వినుము॥ 91

సీ॥ జలజంబులన్నియు జలమునందునబుట్టి జలజంబు వేరుగా జరుగుచుం
డె । జలజపత్రంబులు జలమునునుండియు జలములనంటక జగము

లటుల । కుమ్మరపుగొగును గూనుండుబురదను బురదంటకుండును భూమిజాడ । అలాగునచలుండు నందరిలోనుండు నభమునందున ది వి నంటకట్లు । రత్నఛాయలు సూత్రాన రాకయటుల । నుండుదేహ నంటక నుండెజగము॥ వినుము॥ 92

సీ॥ నాలుగుయుగములు నాల్గువర్ణంబులు నాల్గాశ్రమంబులు నాల్గుదిశ లు । జీవాత్మపరమాత్మ జీమూతమున్నట్లు తనువుగలిగినదనే తలపు లేక । యచలంబనెడియెఱుక నంతగల్గకముందె గురుమూర్తిగాసితా ను గురుగనిన । అజునకైనను । వాని యబ్బకైననుగాని దెలి యంగవశమె తా తెలివిగనను । పరనిరంజనగురుదయ పరిణమించి నిరతమై యేమిగనరాక యేమి లేక॥ వినుము॥ 93

సీ॥ బ్రహ్మంబుదనుదాన భ్రమజెందెదెజీవుడే గురుతుజెప్పంగన గురునిగను నే? కినలేకసృష్టికి కర్తయునరుకొని యెఱుకేయునాకన్న యింతేని కని । నేనుబ్రహ్మంబని యెఱుకచే భీష్మించు నతనికచలంబని నతుకబ డదు । అతుకుసద్గురుకృప ననిశంబుగలిగిన నహమేగితాలేమి నచ లమగును । పూర్ణమయ్యును దెలివితో పొందుగలిగి ॥ నిండియుం డెను గనరాక నేఘలేక॥ వినుము॥ 94

సీ॥ అచలంబుయున్నది యనుకొననతకదు లేదనియనుకొన్న లేకపోను । కలిమిలేములురెండు గలిగున్న తీరున కనుచుండవలయును కణకలో డ । తెలివున్నవారని తెలివితోనుండిన యెప్పటికాగసాట్లు యెప్ప టట్లు । యికయేమిచెప్పేదు యికయేమిగలదందు యీ చెప్పినదియె ల్ల యిమడకుండ । యిట్టిరహితంబునైన యీబట్టబయలు । నకునే మిలేకుండె నలువకున్ను॥ వినుము॥ 95

సీ॥ అచలంబుకన్నను నస్యంబులేదను యుక్తికిప్రాపంచముండెదెలియు। అట్టిప్రాపంచంబు యాశివుండేమెరుగు మనసుతానెరుగును మనసు చేత । మనసుమాయేగాని మనసేడయున్నది మాయమాటలచేత వనినువనిరి । అచలులాతీరిగా ననుకొనరుమదిలోన యేలాగుయును కొవలెప్పటట్లు । ఉన్నదున్నట్లు పరిపూర్ణమెుక్కతీరు । గానువ ట్లుండునట్లుదా గాంచలేక॥ వినుము॥ 96

సీ॥ ప్రాపంచమందున ప్రజలుపెట్టినపేర్లు పేరనుమాత్రాన బేరగతెలివి ।
అవలుడౌగురుమూర్తి నానతిచ్చినయట్లు ఆత్మతోనతికుండ నాతి
తిట్లు । తప్పులుగలవని తగిలినిందింపక దిద్దగల్గినమీరు దిద్దరయ్య ।
దిద్దండినాతప్పు ధీరులుమీతప్పు యున్నదేతప్పును నొప్పుగలదు ।
గానరౌాపికతోడను గరుణతోడ । వ్యాసప్రోక్తంబుజేయుడీ వం
దనంబు॥ వినుము॥ 97

సీ॥ ఇట్టిగురువుజేరి యుండుడీయిలమీద కాలానుబాధ్యులై గడుపుగా
త । నిత్యులైసత్యులై నిజమునఁనుందురు రామరామారామరామ
రామ । పుట్టుచావులులేక భూధనంబెరుగక భవనంబులందుండి భ
వ్యులగుచు । శిష్యులకొరకుదా శివుడంచుజెప్పెను బట్టబయలనె
తాను భ్రాంతిచేత । భ్రాంతిబడెనన్న నచలంబు బలసియుండు
హంస శివసోహంశివసోహ మనెనుతాను॥ వినుము॥ 98

సీ॥ ఇన్నియువినియును యిహపరంబులతోడ తాబోయితెలివితో దా
నెయుండు । తాననతెలిపెయే తగులాటముగనుండె తానుబోయిన
వెనుక తగుపులేదు । యింతకన్నను లేదు యిదియుక్తిధర్మంబు ముక్తి
భుక్తులభక్తి మునులసూక్తి । నాకుదెల్సినదెల్వి నాదంబుజతపర్చి
నాహంసూహనిజంబు నరసిజెపితి । పొరలనేటికి మాయల పొరల
యొడల । కలలజాగ్రత్త నిద్రల గనులభ్రాంతి॥ వినుము॥ 99

సీ॥ శాలివాహనశకం జనినవర్షంబుల సిద్ధార్థిశ్రావణ శుద్ధవిదియ ।
సోమవారపురాత్రి సుఖనిద్రలోపల ఝామునజెప్పితి ఝాపితిమాలి।
వేమూరివంశాబ్ధి వేంకటసుబ్బాయ సోమసుపుత్రుండ చిన్నయా
ర్య । ముక్తికాంతనుదీని యుక్తినిసూక్తిచే సక్తినిచ్చితినయ్య సంస్మ
రింప । సగుణనిర్గుణ గుణగణ సాక్షివేష । వేషభావలభావ
విశేషశేష॥ వినుము॥ 100

సమాప్తము

[illegible]

నగురోరధికం. నగురోరధికం. నగురోరధికం.

స్వస్తిప్రజాంభ్యాం పరిపాలయంతాం న్యాయ్యేనమార్గేణ మహీ మహీశాః । గోబ్రాహ్మణేభ్యః శుభమస్తునిత్యం లోకాస్సమస్సుఖినోభవంతు ॥

ఇతి శ్రీమంగళమహః.